



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 04 డిసెంబర్ 2025

పేజీలు - 08




# చెరుకూరి.. కొత్త ఒరవడి!



- పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి..!
- ఒకే వేదికపైకి మొత్తం జిల్లా రెవెన్యూ యంత్రాంగం
- రెవెన్యూ, భూ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, కుటుంబ భాగ పరిష్కారాల ఫిర్యాదులపై ఫోకస్
- పెండెన్సీని 0 స్థాయికి తీసుకురావడమే కలెక్టర్ లక్ష్యం

కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు. రెవెన్యూ యంత్రాంగాన్ని ఏకతాటిపైకి తెచ్చి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా కృషి చేస్తున్నారు.


రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మండల స్థాయి మొదలు రాష్ట్ర మిగతా 2పేజీలో

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే.. మెగా పేరెంట్స్ మీట్!

2 పేజీలో

## రైతుల పక్షపాతి కూటని ప్రభుత్వం

- రైతుల వద్దకు అధికారులే వచ్చి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం రైతన్నా! మీ కోసం
- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటని ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరపల్లె గ్రామంలో జరిగిన రైతన్నా! మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్దకు అధికారులే స్వయంగా వచ్చి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి చేరవేసి పరిష్కరించే ప్రతిష్టాత్మక, బృహత్తర కార్యక్రమం రైతన్నా! మీ కోసం అని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతాంగం ఈ కార్యక్రమాన్ని ..మిగతా 2పేజీలో

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కూటమి

- పోలీసులను అడ్డం పెట్టుకొని దద్దమ్మ రాజకీయాలు
- కూటమి ప్రభుత్వం అభివృద్ధి కన్నా క్రైమ్‌కే ఎక్కువ ప్రాధాన్యత
- ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి 2.0 ప్రభుత్వంలో కార్యకర్తలకే పెద్ద పీట వేయడం జరుగుతుందని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికే మేలు జరుగుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు బుధవారం పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ఎస్సీ ఎస్ ఆర్ కళ్యాణ మండపం లో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల అవగాహన సదస్సు నిర్వహించారు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ 2019లో కార్యకర్తలు లోపాలను గుర్తించలేకపోయామని రానున్న రోజుల్లో కార్యకర్తలకు మేలు చేసే ..మిగతా 2పేజీలో

## రైతు సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం


- పాడి రైతులకు 50% సబ్సిడీతో పశు దానా పంపిణీ
- రైతు మేలు ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో పాడి రైతులకు 50 శాతం రాయితీతో అందించే పశు దానాను ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అధికారులతో కలిసి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతు సంక్షేమం, వ్యవసాయం అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 25 లక్షల రూపాయల విలువైన సబ్సిడీ పశు దానా రైతులకు అందించినట్లు తెలిపారు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ..మిగతా 3పేజీలో

## కడప - తాడిపత్రి జాతీయ రహదారిపై ప్రమాదాలు

వల్లూరు, మేజర్‌న్యూస్ : 2లో



## రైతన్న మీకోసం

4లో

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

7లో

టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ రెడ్డి

పోరుమామిళ్ళ,మేజర్‌న్యూస్ :

## రైతుల పక్షపాతి కూటని ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశంలో అధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి వున్నారని, వ్యవసాయం, పాడి పరిశ్రమపై అధికంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆదారపడి జీవిస్తున్నారన్నారు. కానీ ప్రస్తుతం వ్యవసాయం రంగంలో గతంతో పోల్చితే ఆశించిన ఆదాయం రావటం లేదని, పెట్టుబడి అధికమవ్వడంతో పాటు ఆదాయం తగ్గిందని వివరించారు. కావున రైతాంగం పురుగు మందుల వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వ్యవసాయాధికారులు అందుబాటులో వుంటారని, వారి సలహాలు, సూచనలు పాటించాలని వివరించారు. టెక్నాలజీ సహాయంతో, వ్యవసాయాధికారుల సలహాలు పాటిస్తూ రైతులు కూడా వ్యవసాయం ఆధునిక పద్దతులలో నిర్వహించి, పెట్టుబడి తగ్గించుకొని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేడిఏ చంద్రానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, ఏడి అనిత, ఉప్పరపల్లె సుధాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బొజ్జవారి పల్లె లక్ష్మయ్య, ఏఓ వరహరి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కూటమి

(మొదటి పేజీ తరువాయి)



విధంగా జగన్మోహన్ రెడ్డి 2.0 తీసుకురావడం జరిగిందన్నారు. కమిటీ ల ఎంపిక విషయంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ఎంతో కష్టపడి ఇష్టపడి పనిచేయాలి మన పార్టీ ఇన్ని సంవత్సరాలుగా గట్టిగా మనుగడ సాగించిందంటే అది దివంగత నేత వైయస్సార్ ఆశీస్సులు, జగనన్న ప్రజాదరణ, ముఖ్యంగా కార్య కర్తల రెక్కల కష్టం తో ముందుకు సాగుతున్నది. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసింది. ఈ ప్రభుత్వంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఏడాది 18000, వంటి పథక పథకాలను అటకెక్కించారు. పులివెందులలో మెడికల్ కాలేజీ 50 సీట్లను వెనక్కు పంపిన నీచమైన ప్రభుత్వం. పులివెందుల ప్రాంతంలో అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వైయస్ జగన్ హయాంలో నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజ్ ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదు. అందుకే ఆ పార్టీ నాయకులు క్రైమ్ ను నమ్ముకున్నారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో పోలీసుల అండతో యదేచ్ఛగా టిడిపి గుండాలు దౌర్జన్యాలు చేసి గెలిచారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తో పాటు ఇతర నాయకులను దాడులు చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టే పరిస్థితి అందరూ చూశారు. అయినా కూడా పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచమైన సంస్కృతి. ఇలాంటి దారుణమైన పోలీసు వ్యవస్థను ఎప్పుడూ చూడలేదు అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి గుండాల దౌర్జన్యాలు, పోలీసులను ధైర్యంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుపుకుందాం అన్నారు అనంతరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని దౌర్భాగ్య, నీచమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ప్లాప్ అయ్యాయి పని వారన్నారు. చంద్రబాబు మాత్రం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటూ ఎల్లో మీడియా ద్వారా డబ్బాలు కొట్టుకుంటున్నాడు. పిపిపి విధానం పవన్ కళ్యాణ్‌కి మాత్రమే వర్తిస్తుంది పిపిపి అంటే పవర్, ప్రోటోకాల్, ప్యాకేజీ పవన్ కళ్యాణ్‌కు వర్తించాయన్నారు. మహిళలకు ఏడాదికి 18000, మూడు సిలిండర్లు, నిరుద్యోగ భృతి రైతు భరోసా వంటి పథకాలను చంద్రబాబు తుంగలో తొక్కాడు పని వారన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో పులివెందులలో తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండాను వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల అండదండలతో వైఎస్ఆర్సిపి జెండాను ఎగిరేస్తామన్నారు అనంతరం వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు 2029 లో వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు ఈ కార్యక్రమంలో వైయస్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పుల రామలింగారెడ్డి నాగేళ్ల సాంబశివరెడ్డి చంద్ర ఓబుల రెడ్డి భయపు రెడ్డి వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి శ్రీకాంత్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి వైస్ చైర్మన్ హాఫీజ్ చంద్రశేఖర్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి చిన్నప్ప హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్ కోడి రమణ ఖాదర్ భార్గవి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కో ఆప్షన్ మెం బర్ చంద్రమౌళి నల్లపురెడ్డి పల్లె బలరాం రెడ్డి నల్లపురెడ్డి పల్లె అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి సంపత్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కార్తీక్ ఆదిరెడ్డి రవి విజయ్ కలందర్ నల్లగొండ వారి పల్లె సునీల్ కుమార్ రెడ్డి తొండూరు రమేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకూరి.. కొత్త ఒరవడి!

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి వరకు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. కానీ ఎక్కడో లోటు కనిపిస్తోంది. సాధారణంగా ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి. ఈ శాఖలో సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కాకుండా ఏళ్ళతరబడి పెండింగ్‌లోనే ఉంటాయి. ఈ సమస్య జిల్లాలో కూడా అధికంగానే కనిపిస్తుంది. దీన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి... పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు మండల స్థాయి నుంచే సమీక్షిస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. అనేక మంది బాధితులు నిత్యం అర్జీలతో కలెక్టర్ కార్యాలయానికి అటు సీఎం కార్యాలయానికి, డిప్యూటీ సీఎం పేషీకి, మంగళగిరి టీడీపీ పార్టీ గ్రీవెన్సీకి చేరుకుంటూనే ఉన్నారు. దీంతో సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తరగడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా... ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ అధికారులందరిని ఒకే వేదికపైకి తెచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్సీ నిర్వహించారు. మండలాల వారీగా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు.

వీటితో పాటు ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పేషీలకు జిల్లా నుంచి సంబంధించి అందిన పిర్యాదులను ప్రత్యేకంగా ఆరా తీశారు. రెండు అంతకన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అవసరమైన సూచనలు చేశారు. పెండెన్సీని "0" స్థాయికి తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### అర్జీదారులకు ప్రత్యేక ఏర్పాట్లు..

ప్రత్యేక పీజీఆర్ఎస్‌కు జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారికి.. వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్, భోజన సదుపాయాలను అధికారులు ఏర్పాటు చేశారు. అధికారులు సైతం అర్జీదారులతో కలిసి భోజనం చేశారు. జిల్లాలో ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషికి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జడ్పీ సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణతోపాటు మండలాల తహశీల్దార్లు, ఆర్ఐలు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే..మెగా పేరెంట్స్ మీట్!

### 5న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సమావేశాలు - ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 3వ మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా విద్యాశాఖ అధికారి శంశుద్దీన్ తోకలిసి బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్ టీచర్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో వన్-టు- వన్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం.. గురించి సంబందిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్ లతో పేరెంట్స్ చర్చించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా.. తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత అన్న విషయాన్ని ఇందులో తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి చాలా వివరణాత్మకంగా.. ఆ విద్యార్థి యొక్క 6 నెలల అభివృద్ధికి సంబంధించి హొలిస్టిక్ రిపోర్టుని కుడా అందివ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే.. పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. అదేరోజు పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు పాఠశాలల్లో మిడ్ డే మీల్ ఆరోజు మెనూ ప్రకారం తల్లిదండ్రులకు వడ్డించడం జరుగు తుందన్నారు. అనంతరం పేరెంట్స్ మీట్ నిర్వహణకు సం బంధించి పలు అంశా లను, సూచనలను తెలియజేసారు. జిల్లాలో 1967 స్కూల్స్‌లో ఈ మెగా పేరంట్స్ మీట్ 1,29,177 మంది విద్యార్థులతో నిర్వహించబడును. సమావేశంనకు తల్లులు మాత్రమే ఎక్కువగా హాజరు అవుతున్నారు. కాబట్టి పిల్లలను మోటివేషన్ చేసి తండ్రులను కూడా పిలుచుకొని వచ్చేటట్లు చూడాలి. దీనికి టీచర్స్, హెడ్మాస్టర్, స్పెషల్ ఆఫీసర్స్ ముఖ్యపాత్ర వహించాలి. 2025-2026 నందు 13,636 మం ది 300 ప్రభుత్వ పాఠశాలలలో మరియు 14,423 మంది 305 ప్రైవేటు పాఠశాలలలో మొత్తం 28,059 మంది 605 పాఠశాలలలో 10వ తరగతి పరీక్షకు హాజరు అవుతున్నారు.




10వ తరగతి విద్యార్థులకు 100 శాతం యాక్షన్ ప్లాన్స్ తప్పకుండా పాటించాలి. ప్రధానోపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థుల మీద స్పెషల్ ఫోకస్ చేసి అటెండెన్స్ 100 శాతం ఉండేలా చూడాలి. 10వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు కడప, బద్వేల్, జమ్మలమడుగు మరియు పులివెందుల డివిజన్‌లలో ఎస్ఎస్‌సి పరీక్షల మీద డిసెంబర్ 8.9 మరియు 10 తేదీలలో 60 మంది డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్స్‌తో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి హై స్కూల్స్ కు ఒక ఆఫీసర్‌కు అడాప్ట్ చేస్తు న్నాము. కలెక్టర్ గారు కూడా ఒక స్కూలు అడాప్ట్ చేసుకుంటున్నారు. విద్యార్థులు ఎవరైనా మైగ్రేషన్ వెళ్తే, ఆ ప్రధానో పాధ్యాయుల మీద చర్యలు తీసుకొనబడును. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో మైగ్రేషన్ వెళ్లడానికి వీలు లేదు. వారికి అవసరమైతే హాస్టల్స్ నందు చేర్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు.

**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

**కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.**
1) 132 KVSS Lingala
High skilled : Diploma in Electrical Engineering, Roster: OC.
2) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
3) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)
4). 132 KVSS DUVVUR, Skilled : ITI ELECTRICAL Roster : OC (W)
**నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )**
**2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును**
**3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును**
**4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును.**
**5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును .**
**6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను .**
**7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్,** SN Constructions, D.No: 38/172-3-124 pratap co-operative colony,Buddayapalli, kadapa 516002.
**15-12-2025 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.**
**ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.**

**మేనేజింగ్ డైరెక్టర్,**
**SN Constructions, Kadapa**

## మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌ను సత్కరించిన టిడిపి యువనాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా కలసపాడు మం డల టిడిపి యువ నాయకులు బుషికే శ్రావణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం బద్వేలు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి నీ శాలువా పూల మాలలు వేసి ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భం గా శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న మా ఆత్మీయ అభిమాని తెలుగు దేశం పార్టీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి టిడిపి పార్టీకి చేసిన సేవలు కృషినీ గుర్తించిన కూటమి ప్రభుత్వం బద్వేలు నియోజకవర్గ స్థాయిలో మంచిగా నాయకత్వం వహించిన కృషిని గుర్తించి నియోజక వర్గం లో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా బసిరెడ్డి రవీంద్రా రెడ్డిని నియమిం చడం అభినంద నియమని,ఆయన నాయకత్వం తో బద్వేలు నియోజకవర్గ స్థాయిలో రాజకీయ రణరంగంలో టిడిపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారికి, యువ నాయకులు విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు ధన్యవాదములు తెలియ జేస్తూ కృతజ్ఞత అభినం దనలు తెలియజేస్తున్నమని ఆయన పేర్కొన్నారు.

## రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న వెటర్నరీ కళాశాల విద్యార్థులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన రైతన్న మీ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో సోమవారం మండలంలోని గోప వరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూ నిట్ విద్యార్థులు పాలుపంచుకున్నారు. చెన్నమరాజుపల్లి, కామనూరు, కొర్రపా డు, రాజుపాలెం గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైతులతో కలిసి సీఎం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రానున్న 5 ఏళ్ల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, రైతును రాజు చేసే దిశగా ప్రభుత్వం చేపట్టనున్న చర్యలు, ఆధునిక సాంకేతికత, మద్ద తు పథకాలు, మార్కెట్ వ్యవస్థ బలోపేతంపై వివరించారు. ఆనంతరం ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ రైతులతో పరస్పరం చర్చించి, రాబోయే వ్యవ సాయ సంస్కరణలు మరియు రైతు సంక్షేమ చర్యలపై అవగాహన పెంపొం దించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ డి. ఇం దిర, డాక్టర్ కె. జ్యోతి, డాక్టర్ అనుషా, డాక్టర్ పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వ్యవసాయ రంగ వాస్తవ పరిస్థితులు, రైతుల సమస్యలు, ప్రభుత్వ చర్యలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించడంతో పాటు సమాజ సేవ పట్ల అవగాహనను మరింత బలోపేతం చేసింది.

## రైతన్న మీకోసం కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర సాం కేతిక కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు "రైతన్నా మీ కోసం కార్యక్రమం" సందర్భంగా లింగాల మండలంలోని 'ఇప్పట్ల రైతు సేవా కేంద్రం ని 3 డిసెంబరు తేదీన సందర్శించారు'. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న గారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. రైతు సేవా కేంద్రం యొక్క కార్యకలాపాలను విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. లింగాల ఇంచార్జ్ ఏపీ.సీ.ఎన్.ఎం జయనాయక్ ద్రవ జీవామృతం తయారు చేయు విధానం ప్రదర్శన చేసి విద్యార్థులకు రైతులకు వివరించారు. ఈ ద్రవ జీవామృతం శెనగ పంటల్లో పురుగు నివారణ కోసం ఉపయోగించు విధానం వివరించారు. ఈ "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తిరెడ్డి, అధ్యాపకురాలు డాక్టర్ జయమ్మ, కళా శాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల భవిత స్కూలులో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

## వికలాంగులు కాదు విశ్వవిజేతలు మునిసిపల్ కమిషనర్ రాముడు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని, మానసికంగా వారెప్పుడూ దృఢంగా ఉంటారని, అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ, కొంతమంది దివ్యాంగులను చిన్నచూపు చూస్తుంటారని, అటు వంటివారే నిజమైన వికలాంగులని, అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అద్భు తాలు సృష్టిస్తారని, ఇటీవల మనభారత అంధమహిళల క్రికెట్ జట్టు, ప్రపం చంలోని హేమాహేమీ జట్లను ఓడించి మన దేశానికి క్రికెట్ వరల్డ్ కప్ సాధిం చి, భారతదేశ ఔన్నత్యాన్ని, కీర్తి ప్రతిష్టలను పతాక స్థాయికి తీసుకువెళ్లారని, అటువంటి దివ్యా%శీ%గుల స్ఫూర్తితో సమాజం చైతన్యవంతం కావాలని, పులివెందుల మున్సిపల్ పరిధిలో దివ్యాంగుల సమస్యలు ఏమి ఉన్నా, తమ కార్యాలయానికి రానవసరంలేదని, సచివాలయాల పరిధిలోనే శీఘ్రగతిన పరి ష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమగ్ర శిక్ష, సమ్మిళిత విద్యావిభాగం ఆధ్వ ర్యంలో, పట్టణంలోని చిన్నన్న రూముల రోడ్డులో ఉన్న భవితస్కూలులో ఏర్పా టుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమిషనర్, విశిష్ట అతిథి ఎంఈఓ రామానాయుడు, ఇతర ప్రముఖులు దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూ యిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. వికలాం గుల దినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన భవిత విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహు మతుల ప్రదానం చేశారు. ఈసందర్భంగా మానవతాసంస్థ సమకూర్చిన గృ హోపకరణాలు సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి శేషయ్య తదితరులు దివ్యాంగులకు పంపిణీ చేశారు. తదనంతరం పట్టణంలోని పాల్ రెడ్డి మెమోరి యల్ స్కూల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు బ్రహ్మయ్య తన కుమార్తె జన్మదిన సందర్భంగా భవిత విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖఅధికారి రామానాయుడు మాట్లాడుతూ, సమగ్రశిక్ష ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రత్యేక అవస రాలుగల విద్యార్థులందరికీ భవిత స్కూలు ద్వారా సహిత విద్యను అంది స్తున్నామని, వారికి ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, స్టైపెండ్, స్కాలర్




షిప్ లాంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ప్రతివారం ఫిజియోథెరపీ, సహాయ ఉపకారణాలైన వీల్ చైర్లు, శ్రవణ యంత్రాలు, ట్రైసైకిల్స్ తదితర పరికరాలు త్వరితగతిన అందేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవితస్కూలు విద్యా ర్థులకు అమూల్యమైన సేవలందిస్తున్న రిసోర్స్ టీచర్లు,కేర్ టేకర్ తదితరులను అభినందించారు. మానవతా సంస్థ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా కొని యాడారు. అనంతరం ఇటీవల డాక్టరేట్ పొందిన వికలాంగుల సంఘం నాయ కులు రఘునాథరెడ్డిని ప్రముఖులు దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు.
అనంతరం పులివెందుల పట్టణం ఇస్లాంపురం ఎం ఎం. కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తల్లం సురేంద్రనాథ్ సహకారంతో వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రామానాయుడు, మానవతాసంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి శేషయ్య, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, భవిత స్కూలు ప్రత్యేక విద్య రిసోర్స్ టీచర్ స్వాతి, రెండవ వార్డు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం. వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు తల్లం సురేంద్రనాథ్, బ్రహ్మయ్య, సి ఆర్ పి ఉమామహేశ్వరి, మానవతా సంస్థ సభ్యులు బండి హరిచంద్ర రెడ్డి, ఏవి. గోపాల్ రెడ్డి, బండి శివరామిరెడ్డి, నారాయణరెడ్డి,సీఆర్పీ ఉమామహేశ్వరి, కేర్ టేకర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం



రైతు పక్షపాతి అన్న విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండి రైతుల అవసరాలకు తక్షణం స్పందించాలని సూచించారు, పశు సంరక్షణ, పాడి పరిశ్రమ అభివృద్ధికి సబ్సిడీ పశు దానా ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి. స్థానిక టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో ఏఐసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి పాల్గొన్నారు. బుధవారం వేంపల్లెలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభ వంగా, భక్తి ప్రపత్తులతో జరిగింది. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్ని ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నట్లు తెలిపారు. ఈ నైపథ్యంలో అయ్యప్ప స్వామి భజన, దీక్ష, మండల పూజా, గ్రామోత్సవం, శబరిమల యాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టతో గ్రామోత్సవం నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సుబ్రమణ్యం, ధృవ కుమార్ రెడ్డి, కొండయ్య, రామాంజనేయరెడ్డి, సూర్య నారాయ ణ రెడ్డి, రాము, రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్, కాంగ్రెస్ నా యకులు అమర్, ఉత్తన్న, రమణ, నాగరాజులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లెలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం -1 కో ఆర్డినేటర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యం లో స్థానిక కమ్మవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ క్యాంపు నిర్వ హించారు. ఈ కార్యక్రమంను ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యుల్ దేవిడ్ రాజ్ ప్రా రంభించి విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కు ఉండవలసిన లక్షణాలు, అ లాగే సమాజం పట్లవారి బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్-1 కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఈ స్పెషల్ క్యాంపు వారం రోజుల పాటు కమ్మవారి పల్లె గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి రోజు ఒక్కో రకమైన కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు, ఎన్ఎస్ఎస్ విభాగం-2 కోఆర్డినేటర్ మల్లిఖార్జున, అధ్యాపకులు, నరసింహరెడ్డి, గురమ్మ,ఎంబడి ఈశ్వరయ్య, రవిచంద్ర, గిడియోన్ బాబు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓబుళంపల్లిలో వైసీపీ కమిటీల నియామకం ప్రారంభం



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి. నరే న్ రామాంజులరెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మండలం ఓబుళంపల్లి గ్రా మంలో వైసీపీ గ్రామ పంచాయతీ కమిటీల నియామక కార్యక్రమం బుధవా రం ప్రారంభమైంది.కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి, ఎస్ఇసి సభ్యులు మసీమబాబు, మండల పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్ యాదవ్, యువనాయకుడు దిలీప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీల నియామకం కీలకమని,పార్టీ శక్తిని గ్రామ పంచాయతీల దాకా విస్తరించేందుకు ఈ కార్య క్రమం మరింత దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బి కోడూరు మేజర్‌న్యూస్ :** మెప్మా ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపాలిటీ కార్యాలయము నందు బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బద్వేల్ మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రభావిత వంతులకు అందజేసే పథకాలను, మరియు సహాయ సహకారాల గురించి వివరించారు . ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి దివ్యాంగ పట్టణ పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ, పట్టణఅధ్యక్షులుబాలరాజు ,మహిళా కన్వీనర్ నాగమణి మరియు సభ్యులు హాజరయ్యారు.

# విభిన్న ప్రతిభావంతుల సంఘ గ్రూపునకు 5 లక్షలు లోన్ మంజూరు

### యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బయ్య



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మెప్మా వారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బద్వేల్ మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మరియు యూనియన్ బ్యాంక్ బద్వేల్ బ్రాంచ్ మేనేజర్ వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా ఓం సాయిరాం విభిన్న ప్రతిభావంతుల స్వయం సహాయక సంఘ గ్రూపునకు 5 లక్షలు లోన్ మంజూరు చేయడం జరిగినదిఅని వారు తెలిపారు. ఈ విన్న ప్రభావితవంతులు సహాయ సంఘం గ్రూప్ లోను మంజూరు చేసినందుకుఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బయ్యనుమున్సిపల్ కమిషనర్ సన్మానించారు. ఈ మెప్మా సీఎంఎం కళ్యాణ్ బాబు మరియు సీఓలు ఆర్పీలు హజరయ్యారు.

# ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ ఎంపికలు ప్రారంభం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండల ఉపాధ్యాయుల క్రీడా పోటీలను పురస్కరించుకొని పురుష ఉపాధ్యాయుల కోసం క్రికెట్,మహిళా ఉపాధ్యాయినిల కోసం త్రోబాల్ ఎంపికలను బుధవారం విద్యాశాఖ అధికారి-1 డి.గంగిరెడ్డి, విద్యాశాఖ అధికారి-2 ఎన్. సునీత ప్రారంభించారు.కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ ఎంపికల్లో మెన్స్ విభాగం క్రికెట్, ఉమెన్స్ విభాగం త్రోబాల్ క్రీడలకు సంబంధించిన సెలెక్షన్లు జరుగగా,మెన్స్ విభాగంలో 30 మంది,ఉమెన్స్ విభాగంలో 15 మంది ఉపాధ్యాయులు పాల్గొనట్లు తెలిపారు.సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బ్యాటింగ్, బౌలింగ్,ఫీల్డింగ్ నైపుణ్యాలను పరిశీలించి క్రికెట్‌లో 16 మంది పురుష ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. త్రోబాల్ విభాగంలో ఆట నైపుణ్యాలను పరిశీలించి 12 మంది మహిళా ఉపాధ్యాయినిలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు పి. గణేష్ బాబు, ఎస్.రాజశేఖర్,కె. వెంకటేశ్వరరెడ్డి,బి.లక్ష్మీరాజా,కె.బాలగంగిరెడ్డి,బి.శ్రీనివాసమూర్తి, జి.ఎల్లేశ్వరరావు, విద్యాసాగర్, రాజగోపాలరెడ్డి, ఏ.భాస్కర్, ఉమామహేశ్వరి (ఎంఎం), టీ.వెంకట రమణయ్యతో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 6,7 తేదీలలో జరిగే మహాసభలకు తరలివచ్చి జయప్రదం చేయండి

### నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి 2000 కోట్లు నిధులు కేటాయించాలి

### మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలు ఈనెల 6, 7 తేదీలలో కడపలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని , బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి తక్షణమే కూటమి ప్రభుత్వం 2000 కోట్లు నిధులు విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు శనివారం నిర్వహించి బహిరంగ సభ సంబంధించి కరపత్రాలను ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిధులు విడుదల చేయడంలో వైఫల్యం చెందిందని నియోజకవర్గ నిధులు అభివృద్ధికి మహాసభలు వేదిక కాబోతున్నాయని, ఈ మహాసభలలో నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొని తమ సమస్యలను తమ పార్టీ దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు. మన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో బిజెపి తన ప్రయోజనాలకు రాష్ట్రంలో నిర్భాటరకంగా అమలు చేయడానికి బిజెపి ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నారని, ఇందుకు టిడిపి ప్రభుత్వం ఏమాత్రం తీసి పోలేదని వారన్నారు. ఆయన ఆరోపించారు.స్మార్ట్ మీటర్లు విద్యుత్ చార్జీల పెంపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో గతంలో జగన్మోహన్ రెడ్డిని విమర్శించిన చంద్రబాబు నేడే ఆవిధానమే నిసిగ్గుగా కొనసాగిస్తున్నారని, దుయపట్టారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో వైఫల్యం చెందిందని ప్రజలకు అందాల్సిన సంక్షేమ




పథకాలను గాలికి వదిలేసారని ఈ నేపథ్యంలో 6,7 జరిగే రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతామని వారన్నారు. ఈ మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి దింపాకర్ భట్టాచార్య గారు, విశిష్ట అతిథులు, పార్లమెంట్ సభ్యులు సుధామ ప్రసాద్ గారు, కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు , రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గారితో పాటు రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు గారు 26 జిల్లాల నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి భవిష్యత్ కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు విజయరావు, నారాయణ, శివరాం, చెన్నయ్య, రమణయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం...... వర్క్ షాప్

### రైతులకు విలువైన సూచనలు, సలహాలు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “రైతన్న మీకోసం” కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా ఒక ప్రత్యేక వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు హెడ్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి గారు, శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ గారు మండల వ్యవసాయాధికారి బి కృష్ణ సుమంత్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు విలువైన సూచనలు అందించారు. ఈ వర్క్‌షాప్‌లో శనగ, మినుము, నువ్వులు వంటి పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్ళు, పురుగులు మరియు వాటి నివారణకు అవసరమైన మందులపై విశదంగా వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి మందులు ఎప్పుడు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి అనే అంశాలపై శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. ప్రస్తుతం బుడ్డ శనగ లో వచ్చే కాండం కుళ్ళు మరియు రబ్బరు పురుగు నివారణకు హెక్సాకొనజోల్ 2 ml ఇమామెక్టిన్ బెన్జోఏట్ 0.4 గ్రాములు ం 19.19.19 10 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని మినుము లో ఆకు మచ్చ మరియు వైరస్




తెగుళ్ళు కు క్లోరో థయోనిల్ 2.5 గ్రాములు ఫిప్రోనిల్ 2 ml 13.0.45 10 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలి అలాగే బూడిద తెగులు కు మైక్లో బ్యూటనిల్ 1 గ్రాము లీటర్‌కి చొప్పున పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. రైతులు తమ పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలకు తెలియజేయగా, వారు ప్రతి ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చి, ఆధునిక సాగు పద్ధతులపై మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.కృష్ణ సుమంత్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ రాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతుల ఉత్పత్తి పెంపు, నష్టాల తగ్గింపు లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు దోహదపడుతున్నాయని అధికారులు తెలిపారు.

# కడప - తాడిపత్రి జాతీయ రహదారిపై ప్రమాదాలు : భార్యాభర్తలకు గాయాలు

### గోటూరు బ్రిడ్జి వద్ద క్రేన్ ఢీకొని యువకుడికి గాయాలు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కడప - తాడిపత్రి జాతీయ రహదారిపై బుధవారం ఉదయం రెండు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు గాయపడ్డారు, ఉదయం 5.30 గంటలకు గొటూరు బస్టాండ్ సమీపంలోని ఓల్డ్ టోల్‌గేట్ వద్ద కడప నుంచి కమలాపురం వైపు పనిమీద ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న భార్య భర్తలు, పుల్లారెడ్డిపేట నుంచి కడపకు వస్తున్న ఆటో ద్విచక్ర వాహనము ఢీకొట్టు కున్న సంఘటన, ఈ ప్రమాదంలో ఇరువురికి, గాయాలయ్యాయి, ఇక మరో ఘటనగా 8.30 గంటల సమయంలో కొప్పోలి నుంచి కడపకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని, గొటూరు బ్రిడ్జి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉన్న మోటార్ సైకిల్‌ను బ్రేక్ ఫెలూరైన క్రేన్ ఢీకొట్టడంతో ఆయనకు గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న వెంటనే వల్లూరు పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు, గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు..



# ఉపాధి హామీ ప్రతికూలీకి ఈకేవైసీ పూర్తి చేయాలి : మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ప్రతి కూలీకి ఈకేవైసీ పూర్తి చేయించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు చేసేందుకు పనులను గుర్తించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ఇంటి వద్ద స్థలం ఉన్నవారికి సోక్ పిట్, కంపోస్ట్ పిట్ గుర్తింపు చేయవలెను. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసి ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,సివో లు పాల్గొన్నారు



# ఏజెన్సీ ప్రాంతాలకే రాజకీయ పదవుల పరిమితం అన్యాయం

### కడప జిల్లా ఎన్‌టిఎఫ్ అధ్యక్షుడు గంగాధర్

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో 36 లక్షల గిరిజనులు నివసిస్తుంటే, సగానికి పైగా మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్నారని, రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని కేవలం రాజకీయ పదవులు ఏజెన్సీ ప్రాంతానికే పరిమితం చేయడం అన్యాయమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షుడు కాలంగిరి గంగాధర్ పేర్కొన్నారు. నగరంలోని ఎన్ టి ఎఫ్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పదవులు ఏజెన్సీ ప్రాంతానికే పరిమితం చేయడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 కు విరుద్ధమని, ఈ విధానాన్ని ఎన్ టి ఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా దుర్భర జీవనాన్ని కొనసాగిస్తూ, సామాజికంగా వెనుకబడ్డారన్నారు. గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేక కాలి బాటలో పనులపై వెళ్లాల్సిన పరిస్థితి తప్ప లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జన గణన 20 26 లో పక్కాగా కుల గణనను నిర్వహించి, గిరిజనులకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు రాజకీయంగా 6 శాతం రిజర్వేషన్ నుండి 10 శాతానికి పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతాల్లో రాజకీయంగా ఎమ్మెల్యే స్థానాలను రెండు లేక మూడు స్థానాలను గిరిజనులకే కేటాయించాలన్నారు.

## అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా సంయుక్త ఆధ్వర్యంలో చెన్నూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేయడానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి డి.గంగిరెడ్డి తెలిపారు. ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తులను మండల విద్యా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాల కోసం మండల వనరుల కేంద్రాన్ని సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఖాళీ పోస్టు : స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) – 1, అర్హతలు : డిగ్రీ, బి.ఎడ్ ఉత్తీర్ణతతో పాటు ఫిజికల్ సైన్స్‌లో కనీసం ఒక సెషన్‌కి ఉత్తీర్ణతత కలిగి ఉండాలి.

## శబరిమలైకి తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరు శివాలయం వద్ద నుంచి బుధవారం ఉదయం అయ్యప్ప భక్తులు తమ 41 రోజుల దీక్షను ముగించుకుని,ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు.అద్దంకి శివకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఇరుముడి సంబరాలు నిర్వహించగా భక్తులు భక్తి భావంతో తీర్థయాత్రలకు తరలివెళ్లారు.స్వాములకు వీడ్కోలు పలికేందుకు బంధువులు,స్నేహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గురుస్వామి శివకుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో అయ్యప్ప గుడి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.గుడి నిర్మాణానికి వస్తు లేదా ధనరూపేణా భక్తులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం

### చిన్నారులకు స్వీట్లు పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం ఆ కేంద్రంలోని చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవత వేంపల్లె మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్ అని, వీరి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు డా.రంగయ్య, రంగారెడ్డి, బాలాజీ, సుభాష్, శంకర్, బాబు, విశ్వనాథ్, సుష్మా, ప్రసాద్ రెడ్డి, భవిత కేంద్రం ఐఇఆర్టీ యశోద తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : వైసీపీ నాయకులు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఇటీవలి వరుస తుపానుల వల్ల తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ కోరారు. మండలంలోని రైతు సమస్యలపై వైసీపీ నాయకులతో కలిసి కడప డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. లక్ష్మి మాధురికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో సాగు చేసిన మినుము,వరి పంటలు భారీగా దెబ్బతిన్నాయని పంటల నష్టాన్ని వ్యవసాయ శాఖ వెంటనే అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి పంపాలని కోరారు.వర్షాల ప్రభావంతో పొలాల్లో నీరు నిలిచిపోవడం, ధాన్యం మునిగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధ వ్యక్తం చేశారు.అలాగే మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువును ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు.రైతుల పట్ల ప్రభుత్వం రైతుల కోసం ప్రచారం తప్పు ఏమి చేయలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని ఎంపీపీ సురేష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.




# కోమనూతల ఉన్నత పాఠశాలలో గుడ్‌టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన

**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని కోమనూతల ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మొబైల్ వాడటం వలన జరిగే నష్టాలు,సైబర్ క్రైమ్స్ గురించి, పిల్లలకు గుడ్డు టచ్‌బి బ్యాడ్ టచ్ గురించి ఆయన వివరించడం జరిగింది. పాఠశాలలోని ఉపాధ్యాయులు పిల్లలతో ఎలా వ్యవహరించాలి అనే విషయాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా గాని లేదా నేరుగా గాని తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులకు, మరియు పాఠశాలకు,తమ గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి తెలియజేశారు. మండల స్థాయిలో మీ పాఠశాల నుంచి ఫస్ట్ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి బహుమతి అందజేస్తానని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. మండల ఎంఈఓ లు రామకృష్ణయ్య మరియు విశ్వనాథరెడ్డి డిసెంబర్ 6వ తేదీ నుండి అమలు కాబోతున్న SSC యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది.



# ఇప్పట్ల ఆర్‌బికే లో రైతన్న - మీకోసం కార్యక్రమం

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల ఆర్ బి కే ఆవరణంలో జరిగినటువంటి రైతన్న మీకోసం కార్యక్రమంలో వీహెచ్‌ఏ ప్రసన్న మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,ఫుడ్ టెక్నాలజీ ప్రభుత్వ కళాశాల పులివెందులకాలేజ్ విద్యార్థులు మరియు ప్రొఫెసర్లు, ఇప్పట్ల గ్రామ రైతులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయ లింగాల మండల ఇన్చార్జ్ జయ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో సెనగ పంటను ఆశించే పచ్చ పురుగు నివారణ కోసం పకృతి వ్యవసాయంలో పచ్చ పురుగులు నివారించడానికి నీమాత్రమును పిచికారి చేయడం వల్ల నివారించవచ్చునని, నీమాస్త్రం తయారీకి కావలసిన పదార్థాలు, తయారు చేసే విధానం, ఎకరాకు ఎంత మోతాదులో వినియోగించాలి అనే విషయాలను రైతులకు ఆయన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీమాస్త్రం తయారు చేసే విధానం డెమో ద్వారా ఐ సి ఆర్ పి లు అంబకపల్లె ఎస్ బాదుల్లాబి, ఇప్పట్ల పి జయలక్ష్మి, డెమో చేసి చూపించడం జరిగింది. అలాగే వివిధ పంటలకు కావలసిన వివిధ రకాల కషాయాలు, ద్రావణాలు బి ర్ సి సెంటర్లైన హక్కులు గారి పల్లె ఉదయ్ కృష్ణారెడ్డి, వద్ద లభిస్తాయని వారి ఫోన్ నెంబర్ రైతులకు ఇవ్వడం జరిగింది. తరువాత గ్రామ సభలో ముఖ్యమంత్రి పాల్గొని రివ్యూ చేస్తున్నటువంటి వీడియోను ర్ బి కె నందు టీవీలో వేసి రైతులకు విద్యార్థులకు చూపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ కాలేజ్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి,డాక్టర్ రాజశేఖర్, ఇప్పట్ల గ్రామ రైతులు సుధాకర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రామసుబ్బయ్య, అంబక పల్లె మౌలాలి, పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయండి -జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులన్నీ త్వరగా పూర్తిచేయాలని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేసులకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. రాత్రిళ్లు అనుమానంగా తిరిగే వారిని పూర్తిస్థాయిలో విచారించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలని, అలాగే పాత నేరస్తుల కదలికలపై కూడా ఎప్పటికప్పుడు అరాతీస్తూ ఉండాలని ఆదేశించారు. సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీఐ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై నాగ మురళి, పాల్గొన్నారు.


## భగవద్గీత పఠనంలో ప్రథమ స్థానం

### కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం




**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థినికీ ప్రథమ స్థానం లభించింది. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శివ దర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాల నుంచి హిమసాయి స్నిగ్ధ అత్యుత్తమ ప్రతిభతో మొదటి స్థానం దక్కిందన్నారు. అలాగే ఆ ట్రస్ట్ తరుపున రూ. 10 వేలు నగదు, గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం, జ్ఞాపిక ప్రదానం చేశారన్నారు. ఈ ప్రతిభ తమ పాఠశాలకే గర్వ కారణం అని, పాఠశాల తరుపున నగదు, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందజేశామన్నారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్‌రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందులలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్లో వైసీపీ నాయకుడు నాదెండ్ల అబ్దుల్ ఖుద్దూస్ మేనకోడలు వివాహ వేడుకల లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వైయస్ అవినాష్ రెడ్డి వైఎస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్పర్సన్ చిన్నప్ప రాష్ట్ర నూరు బాషా సంఘం అధ్యక్షుడు రసూల్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అంబులం పూజ

### అంగరంగ వైభవంగా గ్రామోత్సవం



వేంపల్లె మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి అంబులం పూజా కన్నుల పండుగగా జరిగింది. బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదేవుడైన పరమేశ్వరుడి కుటుంబ సభ్యుల వేషధారణలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు.


## అన్నదానం గొప్ప కార్యం

### వైయస్సార్సీపి మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్** : దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని వైఎస్సార్సీపీ యువ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన స్నేహితుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గంటా రామారావు (హైద్రాబాద్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంధుల కాలనీలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. అందుకే ప్రతి ఏటా తన ప్రియ మిత్రుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఇందులో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం కాలనీవాసుల సమక్షంలోనే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని, వారి స్నేహం చిరకాలం కొనసాగాలని అభిలషించారు.

## నేడు గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద కాశిరెడ్డినాయన ఆరాధన



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని గోపులాపురం గ్రామ క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని నేడు గురువారం శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆరాధన సందర్భంగా నేడు గురువారం ఉదయం నుంచి పూజలు నిర్వహిస్తారని, అనంత రం 10 గంటల నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం భజన,రాత్రికి హరి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, కావున మండలంలోని భక్తులందరూ ఆరాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా తెలిపారు.

## చెన్నూరులో ఘనంగా నరేన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్,యువ నాయకుడు నరేన్ రామాంజులరెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల యువజన విభాగం అధ్యక్షుడు పి.నిత్య పూజయ్య ఆధ్వర్యంలో సరస్వతీ నగర్‌లోని శ్రీసరస్వతి విద్యామందిర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్,చాక్లెట్లు పంచి పెట్టారు.అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం,ఆట వస్తువుల కొనుగోలుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వర్ రెడ్డికి పది వేల రూపాయలు నగదు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా యువనాయకుడు నిత్యపూజయ్య మాట్లాడుతూ తమ యువనేత పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.నరేన్ రెడ్డి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో కొనసాగాలని,ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య,రామాంజనేయులు,కుమార్ రాజు,కొండయ్య, వెంకట కృష్ణ,సాయి పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వరి వంగడాలు సాగు చేయాలి

### వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.లక్ష్మి మాధురి

**చెన్నూరు మేజర్‌న్యూస్** : రైతులు పాత వంగడాల స్థానంలో కొత్త వరి వంగడాలను సాగు చేయాలని కడప డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.లక్ష్మి మాధురి తెలిపారు.మండలంలోని రామనపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన"రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్బంగా లక్ష్మి మాధురి రైతులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఒకే రకమైన రకాన్ని సాగు చేయడం వల్ల విత్తనం నాణ్యత తగ్గి పంట దిగుబడులు తగ్గిపోతుందన్నారు. కావున కాబట్టి నూతన రకాలను సాగు చేసుకోవాలని సూచించారు.వరిలో జింకు పొటాషియం వాడటం వల్ల గింజ నాణ్యత పెరుగుతుందన్నారు. యూరియా అధిక మోతాదులో వాడటం వల్ల భూసారం నానాటికీ క్షీణిస్తుందన్నారు.రైతులు ఎక్కువగా రసాయన ఎరువులపై ఆధారపడకుండా సేంద్రియ ఎరువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.మినుము పెసర వేరుశనగ నువ్వులు జొన్న సజ్జ వంటి ప్రత్నామయ పంటలు వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీదేవి,కేసీ కేనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి (బుజన్న),శ్రీలక్ష్మి,ఉద్యాన శాఖ అధికారి వసంత తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక పెద్ద చెప్పల్లి

### ఆదర్శనీయం పెద్ద చెప్పలి ప్రజానీకం : మతసామరస్యాన్ని ప్రశంసించిన వైసీపీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ

### దేవాలయంలో పూజలు చేసి అయ్యప్పలకు అన్నప్రసాద సేవ చేసిన పాల్గొన్న గౌస్ ఆజాం కుటుంబం

కమలాపురం మేజర్‌న్యూస్ : హిందూ ముస్లిం ల ఐక్యతకు ప్రతీకగా మతసామరస్యాని కీ ఆదర్శంగా నిలుస్తోంది.కమలాపురం మండలంలోని పెద్ద చెప్పల్లి గ్రామం..వైసీపీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ కు పెద్దచెప్పల్లి లో ముఖ్య అనుచరుడిగా ఉన్న ముస్లిం మైనారటి నాయకుడు షేక్ గౌస్ ఆజాం ఆయన సతీమణి షబ్నం కుటుంబీకులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాములకు,గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అన్న ప్రసాద సేవ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో అయ్యప్ప స్వాములుతో పాటు గ్రామంలోని మహిళలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గౌస్ కుటుంబం ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన సత్య సాయినాథ్ శర్మ కు గ్రామంలోని అభిమానులు బాణాసంచ పేల్చుతూ పూల మాలలతో ఘనస్వాగతం పలికారు .రాత్రి 9



గంటల సమయంలో సైతం భారీ సంఖ్యలో మహిళలు సాయినాథ్ శర్మ అభిమానులు ఆయన కోసం వేచియుండి ఉత్సాహంగా స్వాగతం పలకడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. గురుస్వామి బలరాం అయ్యప్ప స్వామి పూజలు చేసి మంగళ హారతులిచ్చి సత్య సాయినాథ శర్మను ఘనంగా సన్మానించారు.సత్య సాయినాథ్ శర్మతోపాటు విచ్చేసిన అయ్యప్ప గురు స్వామి నెమలి వెంకటరమణ అప్పాజీ స్వామికి అయ్యప్ప సేవా సంఘం ఆలయ



చైర్మన్ శీలం దినేష్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ పెద్ద చెప్పలి గ్రామం మతసామరస్యానికి ఐక్యతగా నిలుస్తున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .అయ్యప్ప స్వాములకు గౌస్ కుటుంబం తన సొంత ఖర్చులతో బిక్షసేవ ఏర్పాటు చేయడం హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు.గ్రామంలో సంక్రాంతి ఉగాది రంజాన్ క్రిస్మస్ మొహరం పండగలు చెప్పలమ్మ తిరుణాల ఉత్సవం సైతం ప్రజలందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా నిర్వహించుకోవడం కారణంగా గ్రామం అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో ఆలయంలోని అయ్యప్ప స్వాములుతో పాటు ఎంపీటీసీ నాగరాజాచారి ఈడీగ పల్లె గ్రామ వైసిపి నాయకుడు జగన్నాథరెడ్డి రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్ధన్ రెడ్డి కొండాయపల్లి సర్పంచ్ భవాని సుధాకర్ నామాల సోదరులు రమేష్,నాగరాజ ముస్లిం మైనార్టీ నాయకుడు షుకూర్ షేక్షావల్లి గ్రామంలోని వైసీపీ నాయకులు చాంద్ బాషా మహమ్మద్ గౌస్ యేసు రక్తం మర్రి సుబ్బన్న చంటి చంద్రపాల్ నామాల శేఖర్ బీసీ కాలనీ గౌస్ ఆది ప్రదీప్ ఈడిగపల్లె ఫిల్టర్ రమణయ్య తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని డిసిహెచ్ఎస్ హైమావతి సర్వజన ఆస్పత్రి సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవికలాంగులకు ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది వికలాంగులకు వీల్ చైర్ లు వితరణగా ఇవ్వడం జరిగింది ఈ వీల్ చైర్లను బుధవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలలో dcHS హైమావతి చేతుల మీదుగా ఆసుపత్రి సూపర్డెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల కోసం ఆసుపత్రులు పనిచేసే సిబ్బంది వీల్ చైర్ లను వీరేంద్ర



సాయి నాయుడులు వితరణగా అందజేయడం పట్ల వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు కూడా సమాజంలో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
04 డిసెంబర్ 2025

# టెన్త్, ఇంటర్ హిందీ పరీక్షలలో మార్కుల సాధనకు టాలెంట్ టెస్ట్ ఉపయోగం



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** హిందీ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం వల్ల పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కుల సాధించేందుకు ఉపయోగపడుతుందని హిందీ అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు. టాలెంట్ టెస్ట్ కోసం పదవ తరగతి మరియు ఇంటర్ పాఠ్యపుస్తకంలోని పాఠాలు,వ్యాకరణంశాలు, కవి పరిచయాలు క్షుణ్ణంగా చదివి అభ్యాసం చేయడం వలన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ తనపరచడమే కాకుండా రానున్న పబ్లిక్ పరీక్షలలో కూడా హిందీ సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించగలుగుతారని ఆయన పేర్కొన్నారు. హిందీ సేవా సదన్ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలలో 6 నుండి 12వ తరగతుల విద్యార్థులకు హిందీ పాఠ్యపుస్తకాలపై డిసెంబర్ 8న వారి పాఠశాల మరియు కళాశాల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తుందని వివరించారు. విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం ద్వారా హిందీ సబ్జెక్టు పట్ల భయం పోయి జాతీయ భాష హిందీ పై అభిరుచి పెరుగుతుందని హిందీ అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. హిందీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు,హిందీ భాషాభిమానులు విద్యార్థులను టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఇతర వివరములకు 9682838283 చరవాణి సంఖ్యకు సంప్రదించి తెలుసుకోవచ్చునని తెలిపారు. పాఠశాల మరియు కళాశాల స్థాయి పోటీ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు జనవరి నెలలో జరుగుతున్న జిల్లా స్థాయి పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, పాఠశాల మరియు కళాశాల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి విజేతలకు పథకములు, నగదు బహుమతులు, ప్రశంసా పత్రములు ప్రధానం చెయ్యనున్నట్టు హిందీ అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.

# నేడు, రేపు స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రొద్దుటూరు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**- ఎంపీడీవో సుబ్బారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేడు, రేపు మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పొద్దుటూరు మండల పరిషత్ కార్యాలయం నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై శిక్షణా తరగతులు జరుగుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు గురువారం, రేపు శుక్రవారం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీపీ లకు పొద్దుటూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలియజేశారని ఎంపీడీవో తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులందరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతం

**వెల్లాలలో హోమం పూజలు**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలోని ధ్యాన మందిరంలో బుధవారం భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు మండపంపై శ్రీ సీతారామ లక్ష్మణ సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలన కూర్చుండబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు గణపతి పూజతో అర్చకులు హనుమత్ వ్రతాన్ని ప్రారంభించారు శ్రీ సంజీవరాయస్వామి కి పంచామృత అభిషేకం ఆకు పూజ వడమాల సింధూర పూజ కార్యక్రమాలను నిర్వహించారు అక్కడే హోమం ఏర్పాటు చేసి హనుమత్ వ్రతాన్ని వైభవంగా జరిపారు ఈ వ్రత విశిష్టత కథను భక్తులకు అర్చకులు వివరించారు అనంతరం దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ హనుమత్ వ్రతంలో పాలుపంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కెవి రమణ ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామసుబ్బారెడ్డి భూపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవి అవగాహన



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ క్యాడర్ కోసం నిర్వహించిన సోషల్ మీడియా అవగాహన తరగతులకు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి బుధవారం ప్రధాన అతిథిగా హాజరై కార్యకర్తలకు సోషల్ మీడియాపై బాధ్యతాయుతమైన వినియోగం, మార్గదర్శకాలు, డిజిటల్ కమ్యూనికేషన్ పద్ధతులు, సమాచారాన్ని సమర్థవంతంగా ప్రసారం చేసే విధానంపై విలువైన సూచనలు అందించారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా కీలకమని, ప్రతి కార్యకర్త డిజిటల్ వేదికలను సమయచితంగా, నిజాయితీతో ఉపయోగించాల్సిన అవసరాన్ని ఆమె ముఖ్యంగా వివరించారు.

# వైసీపీ కార్యకర్త రవిని పరామర్శించిన వైసీపీ నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :**పులివెందుల పట్టణంలోని నగరిగుట్టల నివాసం ఉంటున్న వైఎస్ఆర్సిపి కార్యకర్త రవి నీ బుధవారం మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ పరామర్శించారు. రవి గత వారం రోజుల క్రితం గుండెకు సంబంధించి బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్. వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ రెడ్డి**




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పులివీడు పంచాయతీ పరిధిలోని ఆర్ బి కే కార్యాలయంలో రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి రితేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గంలోని ఆర్ బి కే లలో రైతులతో నాయకులు ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. రైతుల అమూల్యమైన సహకారంతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వారి అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి అత్యంత దిశానిర్దేశకమని పేర్కొన్నారు. రైతుల అవసరాలు, సమస్యలు, పంటల పరిస్థితులు, ప్రభుత్వం అందిస్తున్న సేవలపై గ్రామ స్థాయిలో జరిగే ఈ ఇంటరాక్షన్ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి అవగాహన ఏర్పడి, రైతులకు మరింత బలమైన తోడ్పాటు అందుతుందని రితేష్ రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వంపై రైతులు చూపిస్తున్న విశ్వాసం భవిష్యత్తులో మరింత రైతు సంక్షేమ కార్యక్రమాలకు దోహదం చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండా రామకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సీతా వెంకటసుబ్బయ్య, పుల్లపు నాయుడు, బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సెట్టెం ప్రతాప్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి ఇంచార్జ్ నరేన్ రామానుజుల రెడ్డి జన్మదిన వేడుకలను ఘనముగా నిర్వహించిన పార్టీ నాయకులు, స్థానిక అనాథ క్షేత్రాలయంలో జిల్లా రైతు నాయకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనాథ బాలల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ నాయకులు. అక్కడే అల్పాహార విందు ఏర్పాటు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు. మరియు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి,రాజుపాలెం సుబ్బారెడ్డి, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, సాదిక్, నామాల శేఖర్, చంటి, మర్రి సుబ్బన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డుకు సిద్ధం కావాలి

**మండల సర్వసభ్య సమావేశంలో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**



కమలాపురం మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయి స్వచ్ఛతాహి సేవ అవార్డు కమలాపురం సాధించేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి మండల సర్వసభ్య సమావేశంలో అన్నారు, ఎంపీపీ గండి భారతీ అధ్యక్షతన, ఎంపీడీవో కెజియా ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, మండలంలోని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి, జలవనరులు, విద్యుత్ తదితర అన్ని శాఖల అధికారులను ప్రత్యేకంగా అడిగి వారి శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సమస్యలు మరియు పరిష్కారాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నూరు మండలం రాష్ట్ర స్వచ్ఛ పంచాయతీ అవార్డు అందుకున్నట్లుగానే, కమలాపురం మండలం కూడా ఇదే దిశగా కృషి చేస్తే అవార్డును సాధించడం ఖాయమన్నారు, గ్రామాల్లో ప్రతి రోజూ శుభ్రత, చెత్త నిర్వహణ, పారిశుద్ధ్య చర్యలను కచ్చితంగా అమలు చేయాలని, కార్యదర్శులు ఇంటింటా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు, సర్పంచ్ కార్యదర్శులతో పాటు ఎంపీడీవో, ఈవోఆర్డీ గ్రామాల పర్యటనలు చేయాలని, ఎక్కడ చెత్త, రోత కనిపించినా తక్షణ శుభ్రత చర్యలు తీసుకోవాలన్నారు, ఎర్రగుడిపాడులో నీటి కలుషణం కారణంగా ఇటీవల వచ్చిన డయేరియా కేసులను ప్రస్తావిస్తూ, తాగునీటి శుద్ధి, ట్యాంకుల శుభ్రత, బోర్ల పనితీరుపై ఆర్డబ్ల్యూఎస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, 2 కి.మీ పరిధిలో విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను ఒక్కటిగా విలీనం చేసి కనీసం 60 మంది పిల్లలతో మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఆ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు, పిల్లల రవాణా ఖర్చులు పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు, వ్యవసాయ శాఖ అధికారులను రైతులకు తక్షణం అందుబాటులో ఉండి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పంట ఇన్సూరెన్స్ సమస్యలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు, రైతుల కోసం ఉపాధి హామీ ద్వారా ఫారం పాండ్లు, మినీ గోకులాలు, ఇంటింటా సోక్ పిట్స్ నిర్మించుకోవచ్చని, ఇవి గ్రామాల్లో అపరిశుభ్రత తగ్గించడంలో ఎంతో మేలు చేస్తాయని వివరించారు, పాచికలపాడు రైల్వే గేట్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే, రెండు రోజుల్లో ఆర్వోబీ టెండర్లు పిలుస్తామని, సంక్రాంతికల్లా పనులు ప్రారంభమవుతాయని, ఏడాదిన్నరలో నిర్మాణం పూర్తవుతుందని హామీ ఇవ్వగా ప్రజాప్రతినిధులు చప్పట్లతో ఆనందం వ్యక్తం చేశారు, విద్యుత్ శాఖ రైతుల బోర్లులో వోల్టేజ్ సమస్యలపై క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు, ఆరోగ్య శాఖ గ్రామాల్లో వైరల్ ఫీవర్, డయేరియా నివారణ చర్యలు చేపట్టాలని, శుభ్రమైన నీరు శుభ్రమైన వాతావరణం కల్పించడంలో ప్రతి ఏఎన్ఎం, ఆరోగ్య కార్మికుడు కష్టపడి పని చేయాలని అన్నారు, ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి, మండల అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమయానుకూలంగా స్పందిస్తే కమలాపురం మండలం రాష్ట్రస్థాయి అవార్డుతో పాటు ఉత్తమ మండలంగా నిలుస్తుందని పేర్కొన్నారు, ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, అన్ని విభాగాధిపతులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## వసంతపేట చౌడేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వసంత పేటలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించామని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ ఈఓ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అమ్మవారి భక్తులు, ద్వార్శల లక్ష్మిరెడ్డి సమక్షంలో జరిగిన ఈ లెక్కింపు లో 8 నెలల కాలానికి గానూ 2,57,306 రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

### పాఠశాల అభివృద్ధికి చెక్కులు అందజేత



**తొండూరు, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పట్ల పూర్వ విద్యార్థులు చిత్తశుద్ధితో ముందుకు వచ్చారు. ఇటీవల 1997%-%1998 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ప్రోగు చేసిన రూ.40,000 చెక్కును బుధవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా 1997-1998 బ్యాచ్‌కు చెందిన బూచుపల్లి చిన్న నారాయణరెడ్డి, వెటర్నరీ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ..ఈ పాఠశాలే నా జీవితానికి పునాది వేసింది. నా ఎదుగుదలకు గురువుల ఆశీస్సులే కారణం. విద్యార్థి దశలో నేర్చుకున్న విలువలే నా నేటి స్థితికి దారితీశాయి, అని భావోద్వేగంగా అన్నారు.అలాగే, అదే పాఠశాలకు పూర్వ విద్యార్థిగా, ప్రస్తుతం పాఠశాల కమిటీ ఛైర్మన్గా సేవలు అందిస్తున్న లోకేశ్వర రెడ్డి మాట్లాడుతూ..తమ పాఠశాలకు తిరిగి సహాయం చేయడం అంటే గురువుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేయడం. ఇది ఒక స్ఫూర్తిదాయక చర్య. విద్యార్థులు తమ మూలాలను మరువకుండా, పాఠశాల అభివృద్ధి కోసం చేయూతనిస్తే, అది విద్యకు ఇచ్చే అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వర్గం పూర్వ విద్యార్థుల ఔదార్యాన్ని అభినందిస్తూ ఇలాంటి విద్యార్థులు పాఠశాలకు గర్వకారణం. ఈ తరహా సేవా మనసుతో పాఠశాల అభివృద్ధి వేగంగా సాగుతుంది, అని అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి పట్ల సానుకూల వాతావరణం నెలకొంది. గురువుల త్యాగం, విద్యార్థుల కృతజ్ఞత కలగలసి స్ఫూర్తిదాయకమైన అధ్యాయాన్ని సృష్టించాయి.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుప్పం వెంకట రమణాచారి, మునయ్య, కవిత, ప్రభావతి, సూర్యగంగిరెడ్డి, వినీలా,భాగ్య,విజయలక్ష్మి, లు పాల్గొన్నారు.

## చేపలు తింటే పోషక విలువలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** చేపలు తినడం వల్ల మంచి పోషక విలువలు వస్తాయని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మం సాగర్ లో మత్స్యశాఖ అధికారులతో కలిసి 12 లక్షల చేప పిల్లలను వదిలిపెట్టారు. అనం తరం నిండుకుండలా ఉన్న బ్రహ్మం సాగర్ లో జలాలను చూసి ఆయన పులకించిపోయారు ప్రణాళిక బద్ధంగా కాల్వ మరమ్మత్తులు చేపట్టడం వల్లే రికార్డు స్థాయిలో17.2 టీఎంసీల నీరు నింపటం సాధ్యమైంది అన్నారు. బ్రహ్మం సాగర్ తో పాటు ఎస్సార్ వన్. ఎస్ ఆర్ టు హాలో కూడా మీరు సమృద్ధిగా నింపామని రైతులు ఆనందంగా పంటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఎంపీడీవో రామచంద్ర రెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ సాంబశివరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే పంచ సూత్రాల లక్ష్యం






**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం వనిపెంట రైతుసేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ఏ2047 కి అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక సాధనానికి మూల స్తంభం వ్యవసాయ రంగము. వ్యవసాయం ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలు రాష్ట్ర జిడిపిలో 35శాతం వాటా అందిస్తున్నాయని తెలియజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో సంవత్సరానికి సగటున 15% వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యంతో గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించడం జరిగింది. ప్రస్తుత రబీ 2025-26, రానున్న ఖరీఫ్ మరియు రబీ 2026-27సంవత్సరాల కాలంలో పంచ సూత్రాల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ నుంచి మద్దతు వంటి వాటి గురించి తెలియ చేయడం జరిగింది. శాస్త్రీయ వ్యవసాయం తోనే రైతుకు గిట్టుబాటు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలని, పండించిన పంటలకు మరింత విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని వివరించడం జరిగింది. నీటి భద్రత లో భాగంగా ప్రాజెక్టుల్లో సమర్థ నీటి నిర్వహణతో నీటిని నింపడం జరుగుతుందని తెలియజేశారు. డిమాండ్ ఆధారిత పంటలు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని. పంటల మార్పిడి పాటించాలని. రాగులు జొన్నలు, సజ్జలు కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ పెరిగిందని. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని, ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలి. అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరిగే ఉండదని అందుకే అగ్రిటెక్ ను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని పెద్ద రైతుకి ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో యూనిక్ ఐడిలను నమోదులో ప్రభుత్వం పథకాలు వర్తింప చేస్తుంది. డ్రిప్పు స్ప్రింక్లర్ సేద్యాన్ని విస్తరించి నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 నుంచి 50% పెంచి పంట ఉత్పాదన పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వం కిసాన్ డ్రోన్ వంటి వాటిని అందిస్తోంది. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతుల పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ జరగాలి. కాఫీ కోకోనట్ కొబ్బరి వంటి పంటలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. మన దగ్గర పండే పంటలకు ప్రాసెసింగ్ చేసినప్పుడే ప్రపంచస్థాయి డిమాండ్ వస్తుంది. రైతులు ప్రాసెసింగ్ పంటల రకాలను సాగు చేయాలని సూచించడం జరిగింది. ప్రభుత్వం నుంచి మద్దతు ను రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద రైతులు ఒక్కొక్కరికి 14 వేల వంతున అందించడం జరిగినది. పశు సంవర్ధక రంగంలో దేశంలో మొదటి మూడు స్థానాల్లో నిలవడానికి పాలు మాంసం ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకుంటున్నది. గుడ్ల ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో ఉంటూనే మెరుగైన పౌల్ట్రీ పాలసీని తీసుకొస్తుందని తెలియజేయడం జరిగింది. పాడి పరిశ్రమ ప్రోత్సాహకానికి గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు నీటి తొట్టెల నిర్మాణం, మెరుగైన వసతి గృహాలు (గోకులాలు), పశు పెంపకం, పశు దానా పంపిణీ, పశువులకు టీకాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి గారి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల జీవిఏ గురించి కులంకషంగా వివరించడం జరిగింది. ఉద్యాన అధికారులు శ్రీ రామకృష్ణ గారు మాట్లాడుతూ రైతులు కొత్త పంటలు డ్రాగన్ ఫ్రూట్, వెదురు, అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటలు సాగు చేయాలని సూచించారు. కాంతి శ్రీ గారు మాట్లాడుతూ పంట కోతల అనంతరం విలువ జోడింపు చేస్తేనే రైతులకు అధిక ఆదాయం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ బాలగంగాధర్ రెడ్డి గారు, ఉద్యాన అధికారి, రామకృష్ణ గారు, కె వి కే సైంటిస్ట్ కాంతి శ్రీ, వనిపెంట గ్రామ ఎంపిటిసి ఖాజీపేట ఇర్షాద్ గారు, సర్పంచ్ గౌస్ లాజం గారు, టీడీపీ నాయకులు ఇస్మాయిల్, వీరన్న, వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన సహాయకుడు వెంకట సుబ్బయ్య, రైతులు, శ్రీ క్రిష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 2029లో జగనన్న సీఎం

పులివెందుల, మేజర్‌న్యూస్: 2029లో జరిగే ఎన్నికలలో వైఎస ఆర్సిపి విజయం సాధించి జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యమని బివిఎ స్సార్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఎస్సీ ఎస్ ఆర్ కళ్యాణమండపంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తొండూరు మండలం తేలూరు గ్రామానికి చెందిన బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివచ్చారు. సందర్భంగా వారితో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పార్టీ బలోపితం తదితర విషయాలపై చర్చించారు. తేలూరు నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అదేవిధంగా స్థానిక సంస్థలు ఎంపీటీసీ సర్పంచ్ ఎలక్షన్ లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీ విజయం సాధించి అలాగే కార్యకర్తలు నాయ



కులు కష్టపడి పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బివి మధుసూదన్ రెడ్డి లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్స్ కేసులో నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలులో లైంగిక దాడికి పాల్పడిన గాలి రాంప్రసాద్ రెడ్డి (28 ) అనే నిందితుడికి బుధవారం న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ జీవిత ఖైదు శిక్షతోపాటు జరిమానా విధించారు. 2019 జనవరి 27వ తేదీన సాయంత్రం 6:00 గంటలకు, బాధితురాలు తన తల్లిదండ్రులతో కలిసి తిరుపతి నుండి సికింద్రాబాద్‌కు రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నప్పుడు, ఒంటరిగా టాయిలెట్‌కు వెళ్లడం జరిగింది. అదే రైలులో ఉన్న నిందితుడు ఆ బాలికను వెంబడించి, టాయిలెట్ లోపలికి బలవంతంగా నెట్టి, లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో బాలికకు తీవ్ర రక్తస్రావం జరిగింది. బాలిక కేకలు వేయడంతో తల్లిదండ్రులు, ప్రయాణికులు, విక్రేతలు తలుపు తట్టడంతో నిందితుడు తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ప్రయాణికులు నిందితుడిని S1 కోచ్‌లో పట్టుకుని, డ్యూటీలో ఉన్న ట్రావెలింగ్ టికెట్ ఇన్స్పెక్టర్కు అప్పగించారు. రైలు కడప రైల్వే స్టేషన్ చేరుకున్నప్పుడు, నిందితుడు రైలు నుండి దూకి తప్పించుకున్నాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు, సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దాని పరిధి ఆధారంగా కడప రైల్వే పోలీస్ స్టేషన్ కి బదిలీ చేశారు. ఈ ఘటనపై అప్పటి రైల్వే డి.ఎస్.పి రమేష్ కేసును దర్యాప్తు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నిందితుడు గాలి రామ్ ప్రసాద్ రెడ్డిని 2019 ఫిబ్రవరి నెల 5వ తారీఖున అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కేసు విషయమై న్యాయస్థానంలో తుది విచారణ జరగగా న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ పైన పేర్కొన్న విధంగా తీర్పునిచ్చారు.

## రాంగ్ రూట్లో వస్తున్న ద్విచక్ర వాహన దారులకు జరిమానా, కౌన్సిలింగ్

### పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని ఎన్‌హెచ్- 67 బైపాస్ రోడ్డు ప్రొద్దుటూరు నుండి కడపకు వెళ్ళు ద్విచక్ర వాహన దారులను అలాగే ఎన్‌హెచ్- 40(కడప - కర్నూలు) రోడ్డులో రాంగ్ రూట్ లో ప్రయాణిస్తున్న వాహనదారులను మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి తనిఖీలు నిర్వహించి జరిమానా విధించారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వారికి అలా ప్రయాణించడం ప్రమాదమని కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించడం జరిగిందని ఆయన తెలిపారు . అలాగే హైవే పై వ్యతిరేక దిశలో ప్రయాణం చేసే వారి ద్వారా, సరైన మార్గంలో ప్రయాణించే వారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం కాకుండా సరైన మార్గంలో ప్రయాణించే వారికి ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.

# చెన్నూరులో మహిళా భద్రత పై అవగాహన సదస్సులు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని ఉప్పరపల్లె,రామనపల్లె, రాచినాయనపల్లి,కనపర్తి, కొండపేట గ్రామాలలో చెన్నూరు సిఐ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బుధవారం మహిళా భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకర్ నాయక్ మహిళలకు వారికున్న న్యాయపరమైన హక్కులు, అమలులో ఉన్న కొత్త చట్టాలు, మహిళలకు అందుబాటులో ఉన్న రక్షణ సేవలు,హెల్ప్‌లైన్‌లు గురించి వివరించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించే విధానంపై సూచనలు అందించారు.గ్రామాల్లో మహిళలకు భయం లేకుండా జీవించే వాతావరణం ఏర్పడేందుకు పోలీస్ విభాగం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# క్వాంటం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


### - ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్

### క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ప్రారంభం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వివిధ ప్రొఫెసర్లు, ఐబిఎం సైంటిస్ట్ లు, ఇండస్ట్రీ ఎక్స్పర్ట్ లతో కూడిన క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ద్వారా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్, విధ్యార్థులను సూచించారు. బుధవారం ట్రిపుల్ ఐటీలో క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ప్రారంభమైంది. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ భవిషత్ తరాల అవసరాలకు అనుగుణంగా క్వాంటం కంప్యూటర్ తీసుకురావాలన్న ఉద్దేశంతో వివిధ సంస్థలైన ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్ క్వాంటం కంప్యూటర్ లను తయారు చేయడానికి కావాల్సిన ఉద్యోగాలు కల్పించేందుకు ఈ వర్క్ షాప్ ఉపయోగ పడుతుందన్నారు. అలాగే ప్రొఫెసర్ అశ్విత్ బాబు క్వాంటం ఫిజిక్స్, క్వాంటం కంప్యూటర్ లపై పరిచయం అంశంపై అవగాహన కల్పించారు. డా.జ్ఞాన్ యల్లా విద్యార్థులకు రీసెర్చ్ స్కాలర్ లకు, అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, రత్నకుమారి, సుధాకర్ రెడ్డి, భాస్కరయ్య, అరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ లో చెక్కు పంపిణీ కార్యక్రమం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా మార్ట్ లో లాభాల పంపిణీ కార్యక్రమం మొత్తం 1095 ఎస్ హెచ్ జి లకు 10959 మంది సభ్యులకు 745172 రూపాయల్లో పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మండల అధ్యక్షులు భైరవ ప్రసాద్, డిపిఎం రఘునాథరెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ సుధాకర్, ఏపిఎం వీరాంజనేయులు, సిసి లు, వి ఏవో లు, ఎం.ఎస్ ఓబి లు, ఎస్ హెచ్ జి సభ్యులు హాజరయ్యారు.

# ఇప్పెంట పంచాయతీ యానాది కాలనీలో వితంతువుకు పెన్షన్ నిలిపివేత

### రాజకీయ ప్రోద్బలంతో నిలిపివేత - కేసు రాజీ కొస్తేనే పెన్షన్ లేదంటే చంపుతామని బెదిరిస్తున్నారని అక్కమ్మ ఆవేదన

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఇప్పెంట పంచాయతీలోని యానాది కాలనీకి చెందిన నాగ ముంతల అక్కమ్మ (50) గత మూడు రోజులుగా పెన్షన్ కోసం పోరాటం చేస్తున్నట్టు తెలిసింది. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ వితంతువు పెన్షన్ పొందుతున్న అక్కమ్మకు ఈ నెల పెన్షన్ మాత్రం రాకపోవడంతో ఆమె ఎలాంటి సహాయం లేక తీవ్ర ఆందోళనకు గురైంది. సచివాలయ సిబ్బంది ఆమెకు "పెన్షన్ లిస్టులో నీ పేరు లేదు. ఈ నెల నీకు పెన్షన్ రాలేదు" అని తెలియజేయడంతో అక్కమ్మ తనకు గత 20 ఏళ్లుగా పెన్షన్ వస్తోందని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 2వ తేదీన చోటుచేసుకున్న ఘటనను ఆమె వివరించింది. జ్వరం కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన పురుషోత్తం అనే వ్యక్తి నవంబర్ నెల పెన్షన్ మొత్తాన్ని దొంగిలించే ఉద్దేశంతో ఇంటిలోనికి ప్రవేశించి, నిద్రిస్తున్న అక్కమ్మపై కత్తితో దాడి చేశాడని ఆమె వెల్లడించింది. ఈ విషయమై అక్కమ్మ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా నవంబర్ 3న పురుషోత్తంపైన కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే కేసు పెట్టినప్పటికీ న్యాయం తనకు జరగలేదని ఆమె వాపోయింది. దాడి చేసిన వ్యక్తి బయట తిరుగుతూ "నాపై కేసు పెట్టావు%'‰ నిన్ను ఎలాగైనా చంపుతా" అంటూ బెదిరిస్తున్నాడని అక్కమ్మ తెలిపింది.

**కేసు బెదిరింపుతో నెలకొన్న భయం**

భర్త, బంధువులు లేని అక్కమ్మ భయంతో వాటర్ గండి వద్ద నివసిస్తున్న తన అన్న ఇంటిదగ్గర తలదాచుకుంటున్నానని తెలిపింది. నెల మొదటి తేదీ వచ్చిన సందర్భంగా పెన్షన్ కోసం ఇప్పెంట గ్రామానికి వచ్చినప్పుడు మరో షాకింగ్ పరిణామాన్ని చూసిందంటుంది. "పురుషోత్తం మీద పెట్టిన కేసును వెనక్కు తీసుకుంటేనే పెన్షన్ వస్తుంది" అని పురుషోత్తం అమ్మ ఇప్పెంట పెద్ద మనుషులు చెప్పినట్లు ఆమె ఆరోపిస్తోంది.

**రాజకీయ ప్రభావం..?**

పురుషోత్తం, అతని తల్లి కలిసి గ్రామంలోని ఒక రాజకీయ నాయకుడిని ఆశ్రయించడంతో తన పెన్షన్ నిలిపివేయబడిందని అక్కమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. "నాకు ఎలాంటి రాజకీయాలు తెలియవు. భర్త చనిపోయినప్పటి నుంచి పెన్షన్‌తోనే బ్రతుకుతున్నాను. మధ్య మధ్యలో కూలి పనులతో జీవనం సాగిస్తున్నాను. మరి నాపై అధికారులు జాలి లేకుండా రాజకీయ ఒత్తిడికి లోనై నా పెన్షన్ ఆపేశారు" అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది.

**కలెక్టర్ కార్యాలయం వద్ద పడిగాపులు**

ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటలయినాకలెక్టర్ ను కలిసే అవకాశం రాకపోవడంతో ఎంత వరకైనా ఇక్కడే ఉంటానని కలెక్టర్ ను కలిసి తన బాధ తెలియంజేస్తానని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిలిచింది.



అయితే ఈ విషయం గురించి మండల అధికారులు "మాకు ఏ సమాచారం లేదు" అని స్పందించడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పెన్షన్లు పంపిణీ అనంతరం 1%-%2 రోజులలో మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కాని గత మూడు రోజులుగా ప్రభుత్వ నిధులు సిబ్బంది వద్దే ఉండటం ఏ ఉద్దేశ్యంతోనో పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో ముఖ్యంగా పెన్షన్లకు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో, ఇలాంటి ఘటనలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాగ ముంతల అక్కమ్మకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటోంది.

# ఆటోను వెనక నుండి ఢీకొన్న ఇన్నోవా కారు పలువురికి గాయాలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గుంటూరు కొటాల సమీపాన గల పెట్రోల్ బంకు వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారము కుమ్మరకొట్టాలు, సరస్వతి పేట గ్రామాలకు చెందిన కొంతమంది కూలి పని కోసం ఆటోలో చాపాడు మండలం వెదురురు గ్రామానికి వేళ్ళి అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తు కుమ్మరి కొటాలులో కొంతమందిని ఆటోదించి సరస్వతి పేటకు వస్తున్న సందర్భంలో కాజీపేట వైపు నుండి వస్తున్న ఇన్నోవా కారు వెనకనుంచి డీ కొనడంతో ఆటో పల్టీకొట్టి ఆటోలో ప్రయాణిస్తున్న చాపాటి రమణారెడ్డి అతని భార్య లక్ష్మీదేవి, చెన్నం లక్ష్మమ్మ,మందిరెడ్డి నారాయణమ్మ,, చాగంరెడ్డి నాగమ్మ, మూలే ఓబులమ్మ, చాగంరెడ్డి వెంకట్ సుబ్బమ్మలకు గాయాలయ్యాయని తెలిపారు. చెన్నం లక్ష్మమ్మను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గాయాలైన వారిని కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

**మానవత్వం చాటుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ :**

ప్రమాదము జరిగిన విషయం తెలుసుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ప్రమాదము జరిగిన ప్రదేశానికి వెళ్లి అక్కడ క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.





# ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో చిన్న కోతతో కీ హొల్ బైపాస్ సర్జరీలు

### పముఖ గుండె శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని చిన్న కోతతో కీ హొల్ బైపాస్ సర్జరీలు నిర్వహించడమే కాకుండా రోగికి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు.కడప నగరంలోని ఐటీఐ సర్కిల్‌వద్దగల వేదాంత ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, గతంలో గుండె శస్త్ర చికిత్స అంటే స్టెర్నంమొత్తం కోతకు గురయ్యేదని తెలిపారు. ఇప్పుడు ఛాతి దగ్గర రెండున్నర అంగుళాలు మాత్రమే కోత ద్వారా శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందన్నారు, ఈ కారణంగా బాధిత రోగి కేవలం మూడు రోజుల్లోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు, ఇన్‌ఫెక్షన్ శాతం కూడా తక్కువగా ఉంటుందని, నెల రోజుల్లోనే వారి పనులు వారు చేసుకునే వీలు కలుగుతుందన్నారు, మహా నగరాలకే పరిమితమైన ఈ సౌకర్యం ప్రస్తుతం కడప వేదాంత ఆస్పత్రిలో అందుబాటులో ఉందని వారు తెలిపారు, గుండె ఆపరేషన్ అవసరమైన వారు తమను సంప్రదిస్తే తక్కువ ఖర్చుతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు, తమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, ఈ సమావేశంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్, కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి, హాస్పిటల్స్ సీఏఓ డాక్టర్ శివశంకర్‌లు పాల్గొన్నారు..



## నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు తమ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని పార్టీ కార్యాలయం వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజక వర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశమని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత శిక్షణకు ధరఖాస్తులకు ఆహ్వానం

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన మరియు సీడాప్ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రంలలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా "సోలార్ పీవీ ఇన్స్టాలర్, ఎక్స్కవేటర్ ఆపరేటర్ మరియు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్" వృత్తి విద్యా కోర్సుల నందు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఇంటర్మీడియట్,ఐటిఐ, డిప్లమో, బి.టెక్, చదివిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) సంస్థ నందు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది కావున ఆసక్తి కల అభ్యర్థులు డిసెంబరు 15 వ తేదీ లోపు హాజరు కాగలరు. సుమారు 120 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పించబడును. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 99851 42155, 9000517637 నంబర్ల పై సంప్రదించండి.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని పులివెందుల డ్రైవింగ్ స్కూల్ లో జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పులివెందుల ఇన్చార్జి మనోహర్ పులివెందుల నాయకులు గఫూర్ , ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మలు తెలిపారు.

ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాలకులు ప్రభుత్వ సంస్థలను విస్తరించాల్సిన అవసరం ఉన్నది .కానీ వాటికి భిన్నంగా ప్రైవేటీకరణ చేస్తామని చెప్పడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్ షిప్ పేరుతో ప్రైవేటీకరణ చేస్తామని చెప్పడం సరైనది కాదని తెలిపారు. వీటి వలన పిల్లలకు చదువు కొరకరాని, కోయగా ఉంటుందని ఆవేదన తెలిపారు ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అట్లాంటి ఆలోచన వెంటనే విరమించుకోవాలన్నారు. ఉన్న ప్రభుత్వ సంస్థలను అభివృద్ధి చేసి, కొత్త సంస్థలను ప్రభుత్వ రూపంలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

## అకాడమిక్ ఇనుస్ట్రక్టర్‌కు దరఖాస్తులు

### ఎంఈఓప్రసాద్

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఉన్నతాధికారుల అదేశాల మేరకుమండ లంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ (సోషియల్) పోస్టుకు అకాడమిక్ ఇనుస్ట్రక్టర్ నియామకానికి సంబంధించి దరఖాస్తులుస్వీకరించడం జరుగుతుందని ఎంఈఓ ప్రసాద్ తెలిపారు సోషియల్ సబ్జెక్ట్ కు అర్హతగల అభ్యర్థులు ఈనెల5 తేదీ శుక్రవారంలోపు మండలవిద్యాకార్యాలయానికి తమ దరఖాస్తులను అందజేయాలన్నారు ఎంపికైన వారికి నెలకు రూ.12,500 గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 7 తేదీ వరకు కాల వ్యవధి ఉంటుందన్నారు అంతవరకు గౌరవ వేతనం లభిస్తుంది అన్నారు.

# చలికాలం వచ్చేసింది... జాగ్రత్తలు తీసుకోవాలండోయ్...

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శీతాకాలం.. వేసవి, వర్షకాలాల కంటే కాస్త భిన్నం. ఈ కాలంలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయి వాతావరణం చల్లబడుతుంది. దీంతో జలుబు, దగ్గు, చర్మం పొడిబారడం, కీళ్ల నొప్పులు వంటి అనేక సమస్యలు వస్తాయి. వీటి బారి నుంచి తప్పించుకోవాలంటే శీతాకాలమంతా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అవేంటంటే. చలికాలంలో చర్మం పొడిబారుతుంది. దీన్ని నివారించాలంటే ప్రతిరోజూ గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఆ తర్వాత బాడీకి మాయిశ్చరైజర్ / నూనె రాసుకోవాలి. ఈ కాలంలో దాహం తక్కువగా ఉంటుంది. అయినా.. చర్మం తాజాగా ఉండటం కోసం తప్పనిసరిగా తగినన్ని నీళ్లు తాగాలి. వారానికి రెండు సార్లయినా కొబ్బరి నూనెతో మసాజ్ చేయించుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. వెచ్చదనం కోసం ఇంట్లో హీటర్స్ వాడుతుంటారు. మంచిదే, ఇల్లు తొందరగా వెచ్చగా మారుతుంది. కానీ, వాటిని ఇతర వస్తువులకు దూరంగా పెట్టాలి. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఇంటి తలుపులు, కిటికీలు రోజంతా మూసేస్తే తేమతోపాటు బ్యాక్టీరియా పెరుగుతుంది. అందుకే, అప్పుడప్పుడు గాలి వచ్చేలా కిటికీలు తెరవాలి. గోడలు, నేల తడిగా ఉంటే ఫంగస్ పెరిగే అవకాశముంది. అవి ఎప్పుడూ పొడిగా ఉండేలా చూసుకోవాలి. శీతాకాలంలో శరీరం వెచ్చగా ఉండాలంటే మందమైన దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తుల్ని కాకుండా ఉన్ని, సింథటిక్ ఫ్యాబ్రిక్కు ప్రాధాన్యం ఇవ్వాలి. బయటకు వెళ్లినప్పుడు టోపీ, కాళ్లకు సాక్స్, చేతులకు గ్లోవ్స్ ధరిస్తే మంచిది. దుస్తులు కొంచెం తడిగా ఉన్నా వేసుకోవద్దు. అవి చలిని మరింత పెంచుతాయి. రాత్రిళ్లు మందమైన దుప్పట్లు, రగ్గులను కప్పుకొంటే వెచ్చగా ఉండి, హాయిగా నిద్ర పడుతుంది. ఈ కాలంలో శరీర ఉష్ణోగ్రత కూడా తగ్గిపోతుంది. కాబట్టి పౌష్టికాహారాన్ని అప్పటికప్పుడు వండుకొని వేడివేడిగా తినాలి. ఈ కాలంలో రోగనిరోధక శక్తి చాలా తగ్గుతుంది. దీంతో అనారోగ్య సమస్యలొస్తాయి. అందుకే రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కోసం విటమిన్ సి లభించే ఆరెంజ్, దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లను కచ్చితంగా తినాలి. శారీరక శక్తి కోసం గోధుమలు, మిల్లెట్లతో చేసిన ఆహారం తినాలి. వాతావరణంలో మార్పు వల్ల జలుబు, దగ్గు, చిన్నపాటి ఆరోగ్య సమస్యలొస్తాయి. అందుకే, బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలి. సూర్యరశ్మిలో వాకింగ్ చేయడం వల్ల వ్యాయామం అవుతుంది. విటమిన్ డి లభిస్తుంది. అదికాకుండా ఇంట్లోనే యోగా, ప్రాణాయామం, తేలికపాటి వ్యాయామాలు చేసి శరీరాన్ని చురుకుగా ఉంచుకోవాలి. పిల్లలు, పెద్దలు వీలైనంతవరకు బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. నడక, తేలికపాటి యోగాసనాలను రోజూ ప్రాక్టీస్ చేయాలి. ఈ కాలంలో వాతావరణం ఉదయం, సాయంత్రం రెండు వేళల్లోనూ వాకింగ్కి పెద్దగా సహకరించకపోవచ్చు. అందుకే వాకింగ్కి పదకొండు గంటల సమయం మంచిది. అప్పటికి చలి తీవ్రత తగ్గుముఖం పట్టి సూర్యుడు నడినెత్తి మీదకు వస్తుంటాడు. మధ్యాహ్నం



తర్వాత మాత్రమే సాధ్యమయ్యే వాళ్లు కూడా నాలుగు గంటల లోపు వాకింగ్ పూర్తి చేసుకోవాలి. కీళ్లు నొప్పిగా ఉన్నాయని నడకను వాయిదా వేస్తే నొప్పులు తగ్గవు. సరికదా క్రమేపీ కీళ్లను కదిలించడం కూడా కష్టమవుతుంది. కాబట్టి నడిచి తీరాల్సిందే. నడకతో నొప్పులు మాయమవుతాయని మర్చిపోకూడదు. అరగంట నుంచి గంట సేపు సూర్య కిరణాలు దేహాన్ని తాకేటట్లు చూసుకుంటే పైన చెప్పుకున్న సమస్యలను దూరంగా ఉంచవచ్చు. దేహంలో నీటి శాతం తగ్గకుండా ద్రవాహారాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ ఒక పెద్ద కప్పు వెజిటబుల్ సూప్, ఈ సీజన్లో దొరికే కమలాల వంటి తాజా పళ్ల రసం ఒక పెద్ద గ్లాసు తీసుకోవాలి. అలాగే రోజుకు ఒకసారి మిరియాల టీ లేదా తులసి టీ తాగితే జలుబు, దగ్గు దరి చేరవు. ధూమపానం, మద్యపానం అలవాటున్న వాళ్లు ఈ సీజన్లో అసంకల్పితంగానే మోతాదు పెంచేస్తుంటారు. నిజానికి ఈ సీజన్లో వాటిని పూర్తిగా మానేయాలి లేదా తగ్గించాలి. కాలేయ సమస్యలున్న వాళ్లు ఈ కాలంలో మాంసం వంటి వాటికి బదులు తేలికగా జీర్ణమయ్యే చేపలను తీసుకోవడం మంచిది. రోజూ ఆకుకూరలు, కూరగాయలు, ఉడికించిన గుడ్డు ఒకటి లేదా రెండు తీసుకోవాలి. దేహం చురుగ్గా ఉండడానికి తీసుకోవాల్సిన పై జాగ్రత్తలోపాటు మెదడు చురుగ్గా ఉంచుకోవడం కూడా చాలా అవసరం. అందుకే సుడోకు, పదశోధనలు పరిష్కరించడంతోపాటు చెస్, అష్టాచెమ్మా వంటి ఏదో ఒక ఆటలతో కాలక్షేపం చేయడం అలవాటు చేసుకోవాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే చలికాలానికి భయపడాల్సిన పని లేదు, ఆ చలికే సవాల్గా మారవచ్చు. అల్లం టీ, తులసీ టీ, మిరియాల సూప్ వంటివి దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. పాదాల పగుళ్లు తగ్గాలంటే అరటిపండు గుజ్జును అప్లై చేసి.. పావుగంట తర్వాత కడగాలి. కాళ్ల వాపులుంటే నువ్వుల నూనెతో మర్దన చేసుకుంటే ఫలితం ఉంటుంది. పెదాలు పొడిబారకుండా ఉండాలంటే వాటిపై కొబ్బరి నూనె/తేనె/పాలమీగడ రాసుకోవాలి. చుండ్రు పోవాలంటే జుట్టును వేపనూనెతో మర్దన చేయాలి. ఇందులో యాంటీ బ్యాక్టీరియా, యాంటి ఫంగల్ లక్షణాలు ఉంటాయి.

# సమాజంలో దివ్యాంగుల పట్ల చిన్నచూపు తగదు

### ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు - మండల విద్యాశాఖ అధికారులు.

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఐ ఈ ఆర్ టి సునీల్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు పి.వెంకటయ్య మరియు ఎ. కొండిశెట్టి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల కుటుంబంలో గానీ,సమాజంలో గాని ఎలాంటి చిన్న చూపు చూడవద్దని,వీరిని అందరితో పాటు సమాన దృష్టితో చూస్తే వీరు కూడా అందరిలాగే ప్రతిభ కనబరుస్తారని తెలిపారు. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు మాత్రం కాదు అని తెలియజేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల తల్లిదండ్రులకు మంచి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి యస్. అబ్దుల్ హుసేన్ ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. అబ్దుల్ హుస్సేన్ గతంలో కూడా విద్యార్థుల కోసం ఫ్యాను వితరణ చేశారని, అలాగే దివ్యాంగుల పట్ల ఆయన సేవా తత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ



డాక్టర్ నాగార్జున, పిఎస్ ప్రధానఉపాధ్యాయులు జాషువా , ఎస్ టి యు-రాష్ట్ర కౌన్సిలర్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కె.పుల్లయ్య, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాధ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు పరామర్శ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య ని పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. బుధవారం మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే ఆరోగ్య యోగక్షేమాలపై ఆరాతీసారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ బకాయిలు వసూలు

### విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో నేడు , గురువారం ఉదయం 8గంటలకు ఎకోపల్లి ఎస్సీ, ఎస్టీ కాలనీ , 12గంటలకు, జిల్లెల్ల, మరియు పెద్ద జొన్నవరం ఎస్సీ, ఎస్టీ కాలనీలలో విద్యుత్ ఛార్జీల వసూలు కొరకు , మండల స్థాయి సిబ్బంది హాజరవుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కాలనీలలో విద్యుత్ డిపార్ట్మెంట్ కు నిబంధనల ప్రకారము చెల్లించవలసిన ఛార్జీలు చాలా కాలం క్రితం నుండి చెల్లించకుండా ఉన్నందున లక్షల రూపాయలు బకాయిలు ఉన్నాయి. అన్ని ఎస్సీ ఎస్టీ కాలనీల ప్రజలకు ప్రభుత్వము వారు కల్పించిన ఉచిత విద్యుత్ అనే సౌలభ్యం ఖచ్చితంగా అమలుపరుస్తూ ఉన్నాము. నిబంధనలు దాటి విద్యుత్ వాడిన వారి నుండి వసూలు చేసే బాధ్యత మా సిబ్బంది మీద ఉంటుంది. కనుక ప్రజలు, నాయకులు గమనించి, సహకరించి బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఈ రాజ్ కుమార్ కోరారు.